ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఒమన్ దేశాలు సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై ఈరోజు సంతకాలు చేస్తాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

2. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి దేశ వ్యాప్తంగా 440 ఏకలవ్య గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం తెలిపారు.

3. ఛత్తీస్‌గఢ్, సుక్మా జిల్లాలో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు.

4. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఎల్లుండి వరకు తెల్లవారుజామున దట్టమైన పొగమంచు అలుముకునే అవకాశముందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**PM OMAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా నిన్న సాయంత్రం ఒమన్ లోని మస్కట్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయన రెండు రోజుల పాటు పర్యటిస్తారు. జోర్డాన్, ఇథియోపియాలో పర్యటనలను విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత మోదీ ఒమన్ కు వచ్చారు. ఒమన్ ఉప ప్రధానమంత్రి సయ్యద్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సైద్ - మస్కట్ విమానాశ్రయంలో మోదీకి స్వాగతం

పలికారు. వివిధ రంగాలలో భారత్-ఒమన్ సహకారాన్ని బలోపేతం చేయడం , వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంపై ఇరువురు చర్చలు జరిపారు. ఒమన్ దేశాధినేత హైతమ్ బిన్ తారిక్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి ఆ దేశంలో పర్యటిస్తున్నారు. మోదీ ఈరోజు ఒమన్ సుల్తాన్‌తో చర్చలు జరుపు తారు. భారత్ , ఒమన్ లు సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు చేస్తాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

**ఎస్/బి- పీయూష్ గోయల్ ఒమన్ ఎఫ్‌టిఏ**

ఒమన్ - భారత్ తో శాశ్వత స్నేహం, చారిత్రక సంబంధాలు ఉన్న దేశమని, ఈ పర్యటన రెండు దేశాల మధ్య భాగస్వామ్యానికి ఒక కొత్త అవకాశాన్ని అందిస్తుందని మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు.

NSD

**LS - EKLAVYA SCHOOL**

గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి దేశ వ్యాప్తంగా 440 ఏకలవ్య గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం ... ప్రభుత్వం 728 ఏకలవ్య గురుకుల పాఠశాలలను మంజూరు చేసిందని , గిరిజనుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిందని అన్నారు. 63 వేల గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడానికి 80 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 'ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ 'ను ప్రభుత్వం ప్రారంభించిందని ఓరం తెలిపారు. ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాల అభ్యున్నతి కోసం 'పీఎం జన్ మన్' పథకాన్ని కూడా ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు.

NSD

**LS-OTT:**

OTT కంటెంట్ - సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ CBFC అధికార పరిధి వెలుపల

కొనసాగుతుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు. డాక్టర్ మురుగన్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధాన మిస్తూ… OTT కంటెంట్ - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, 2021లోని పార్ట్ III నిబంధనల ప్రకారం నియంత్రించబడుతుందని అన్నారు. OTT ప్లాట్‌ఫారమ్‌లు చట్టం ద్వారా నిషేధించబడిన కంటెంట్‌ను ప్రచురించకుండా ఉండాలని , నిబంధనలలోని మార్గదర్శకాల ప్రకారం వర్గీకరణను చేపట్టాలని అన్నారు.

NSD

**DELHI-NO-PUC-NO-FUEL**

దేశ రాజధాని ఢిల్లీ లో వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుంచి 'నో పియుసి, నో ఫ్యూయల్' నియమాన్ని కఠినంగా అమలు చే స్తుంది. PUCC లేని వాహనాలకు ఢిల్లీ అంతటా పెట్రోల్ పంపుల వద్ద ఇంధనం లభించదు. అలాగే, ఢిల్లీ వెలుపల నమోదు చేయబడిన నాన్-బిఎస్ VI వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా నిషేధించారు.

NSD

**LS – AIRPORTS**

ఉడాన్ పథకం కింద భారతదేశ విమానాశ్రయాల నెట్‌వర్క్ 2014లో 74 విమానాశ్రయాల సంఖ్య నుండి ఈనాడు 160 విమానాశ్రయాలకు విస్తరించింది. విమాన ప్రయాణాన్ని అందుబాటు ధరలోకి తీసుకురావడానికి, తక్కువ సేవలు ఉన్న ప్రాంతాల కు అనుసంధానించడానికి ఈ పథకం 2016లో ప్రారంభించారు. ఈరోజు లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానమిస్తూ … ఉడాన్ పథకం కింద ప్రభుత్వం ఇప్పటికే ఉన్న ఎయిర్‌స్ట్రిప్‌లను కార్యాచరణ విమానయాన కేంద్రాలుగా మార్చిందని అన్నారు. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు , ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలలో హెలికాప్టర్ కార్యకలాపాలకు కూడా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని చెప్పారు. ఉడాన్ పథకాన్ని మరో పదేళ్ల పాటు పొడిగిస్తామని మంత్రి తెలిపారు.

బైట్ - రామ్మోహన్ నాయుడు

NSD

**CHHATTISGARH MAOIST ENCOUNTER**

ఛత్తీస్‌గఢ్, సుక్మా జిల్లాలో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. కిస్టారం ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే నిఘా సమాచారం అందడంతో, జిల్లా రిజర్వ్ గార్డ్ బృందాన్ని గాలింపు చర్యల కోసం పంపి నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఉదయం సింగనమరగు ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగాయి. సంఘటనా స్థలం నుండి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అదనపు పోలీసు లు, భద్రతా బలగాల బృందాలను ఆ ప్రాంతానికి పంపారు. ఆ ప్రాంతంలో ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

NSD

**పుతిన్-ఉక్రెయిన్**

ఉక్రెయిన్ భూభాగాన్ని వదులుకోవాలనే డిమాండ్ పై తాను రాజీపడనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పుతిన్... అవసరమైతే తాము ఆ భూభాగాన్ని బలవంతంగానైనా స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. రష్యా ఎవరికీ భద్రతా హక్కును తిరస్కరించదని, కానీ NATO తూర్పు వైపు విస్తరించకపోవడంతో సహా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అన్నారు. ఉక్రెయిన్‌కు నిధులు సమకూర్చడానికి స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను ఉపయోగించాలా వద్దా అని యూరోపియన్ నాయకులు చర్చించనున్నారు. ఇలా ఉండగా, ఉక్రెయిన్ సంక్షోభాన్ని ముగించే లక్ష్యంతో శాంతి ఒప్పందంపై ఈ వారాంతంలో అమెరికా, రష్యా సంధానకర్తలు చర్చలు జరుపుతారు.

NSD

**IMD WEATHER**

ఉత్తరప్రదేశ్‌లో అతి దట్టమైన పొగమంచు అలుముకున్న కారణంగా భారత వాతావరణ శాఖ ఈరోజు రెడ్ అలర్ట్ జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఎల్లుండి వరకు తెల్లవారుజామున అతి దట్టమైన పొగమంచు అలుముకునే అవకాశముందని

తెలిపింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో రాబోయే 2 నుంచి మూడు రోజుల పాటు ఇలాంటి వాతావరణ పరిస్థితులే కొనసాగుతాయని పేర్కొంది. పశ్చిమ మధ్యప్రదేశ్ , ఉత్తరాఖండ్‌లలో రేపటి వరకు శీతల గాలులు వీస్తాయని తెలిపింది. జమ్మూ కాశ్మీర్, లద్దాక్ ఈనెల 23 వరకు తేలికపాటి వర్షాలు, హిమపాతం కురుస్తుందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో గుజరాత్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**US - INDIA AI**

ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధ, సెమీ కండక్టర్ సప్లై చైన్ లను భద్రపరిచే ప్రయత్నాలలో భారత్ ను ఒక కీలకమైన, శక్తివంతమైన భాగస్వామిగా అమెరికా పరిగణిస్తోందని ఆ దేశ ఆర్థిక వ్యవహారాల అండర్ సెక్రెటరీ జేకబ్ హెల్బర్గ్ అన్నారు. ఆర్థిక భద్రతా విషయాలపై భారత్ తో సహకారాన్ని మరింతగా పెంచుకునేందుకు చూస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఇండియా AI ఇంపాక్ట్ శిఖరాగ్ర సదస్సుకు తాను హాజరవుతానని జేకబ్ ప్రకటించారు.

NSD

**INDIA SAUDI VISA**

భారత్- సౌదీ అరేబియా దేశాలు నిన్న ద్వైపాక్షిక వీసా మినహాయింపు ఒప్పందంపై సంతకాలు చేశాయి. భారత్-సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్య మండలి కింద ద్వైపాక్షిక మార్పిడులను , అధికారిక ప్రయాణాలను సులభతరం చేసేందుకు రియాద్ లో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

NSD

**SHUKLA::ANJALI MP-II 18.12.2025**

**PM-OMAN**

Prime Minister Narendra Modi arrived in Muscat yesterday evening on a two-day visit to Oman in the last leg of his three-nation tour. He reached Oman after completing his successful visits to Jordan and Ethiopia. At the Muscat airport, Mr Modi was received by Oman’s Deputy Prime Minister for Defence Affairs, Sayyid Shihab bin Tarik Al Said. They had discussions on

strengthening India-Oman cooperation in various fields and advancing the strategic partnership. The Prime Minister is visiting the friendly nation on the invitation of the Head of State of the Sultanate of Oman, Sultan Haitham bin Tarik. Mr Modi will hold talks with Sultan of Oman today. Commerce and Industry Minister Piyush Goyal has said that India and Oman will sign a Comprehensive Economic Partnership Agreement (CEPA).

**[S/B- PIYUSH GOYAL OMAN FTA - 25 SECS]**

In a social media post, Mr Modi said, Oman is a land of enduring friendship and deep historical connections with India. He said this visit offers an opportunity to explore new avenues of collaboration and add fresh momentum to the partnership between the two countries.

**MANOGYAN::SUSHMAA DPP 18.12.25**

**LS - AIRPORTS**

India's airport network has expanded significantly from 74 airports in 2014 to 160 airports today under the regional air connectivity scheme, UDAN. The scheme was launched in 2016 to make air travel affordable and accessible, connecting unserved and underserved regions.

Replying to supplementraies during Question Hour in Lok Sabha today, Civil Aviation Minister Rammohan Naidu said, the government has successfully transformed existing airstrips into operational aviation hubs under the UDAN Scheme. He said, government is also supporting helicopter operations across the country especially in states like North East and Uttrakhand through this scheme. Mr Naidu said, UDAN scheme will be extended for another ten year.

**(Byte - Rammohan Naidu)**

**<><>DIPENDRA/1159**

**MANOGYAN::SUSHMAA DPP 18.12.25**

**LS - EKLAVYA SCHOOL**

Government has said that 440 Eklavya Model Residential Schools are functional across the country to provide quality education to the tribal children. Replying to supplementraies during Question Hour in Lok Sabha, Tribal Affairs Minister , Jual Oram said, the government has sanctioned 728 Eklavya Model Residential School. He said, government has started several welfare programmes for the tribal. Mr Oram informed that the government has launched Dharti Aaba Janjatiya Gram Utkarsh Abhiyan with a total outlay of over 80 thousand crore rupees to develop 63 thousand tribal

villages. He said, the PM JANMAN scheme was also launched to uplift the Particularly Vulnerable Tribal Groups**.**

**(Byte - Jual Oram)**

**<><>DIPENDRA/SANJEEV/1122**

**MANOGYAN::SUSHMAA DP-I 18.12.25**
**CHHATTISGARH MAOIST ENCOUNTER**

In Chhattisgarh, three Maoists have been killed in an encounter with security forces in Sukma district today. According to the police, a team of the District Reserve Guard was sent on a search operation after an intelligence inputs about the presence of Maoists in the Kistaram area. An encounter took place in Singanamaragu area today morning. So far, bodies of three Maoists have been recovered from the spot. Additional teams of police and security forces have been rushed to the area. An intensive search operation is going on in the area.

**VIKALP SHUKLA/CHHATTISGARH/MAIL/1156HRS**

**SHUKLA MP-II 18.12.2025**
**PUTIN- UKRAINE**

Russian President Vladimir Putin has said he will not compromise on his demands for Ukraine to cede territory. In a speech at the annual meeting of the Russian Defense Ministry, Putin lashed out at Ukraine's European allies and said Russia would take territory by force if necessary. He said, Russia does not deny anyone the right to security, but insists that promises made to it be fulfilled, including on NATO not expanding eastward. Putin's comments came ahead of a key summit this week in Brussels, where European leaders will debate whether to use frozen Russian assets to fund Ukraine. Meanwhile, US and Russian negotiators are expected to hold talks in Miami, US, this weekend over a peace deal aimed at ending the Ukraine crisis.

**SANYUKTA/NET/IANS/0757**

**SHUKLA MP-II 18.12.2025**
**US - INDIA AI**

US Under Secretary of State for Economic Affairs Jacob Helberg has

said, the United States regards India as a crucial potential partner in efforts to secure global supply chains for artificial intelligence and semiconductors. Jacob announced, he would attend the India AI Impact Summit in February as Washington seeks to deepen collaboration with New Delhi on economic security matters. Speaking to reporters virtually on the Pax Silica Summit in Washington yesterday, Helberg said, the conversation between the United States and India pertaining to trade arrangements are a completely separate and parallel track to the discussions on supply chain security. Helberg added that the event would yield substantial developments in bilateral economic security arrangements.

**SANYUKTA/ANI/0734**

**MANOGYAN::SUSHMAA DP-II 18.12.25**

**INDIA SAUDI VISA**

India and Saudi Arabia signed a bilateral visa waiver agreement in Riyadh to facilitate official travels and boost bilateral exchanges under the India-Saudi Arabia Strategic Partnership Council. The agreement was signed by Indian Ambassador to Saudi Arabia Suhel Ajaz Khan and Abdulmajeed bin Rashed Alsmari, deputy minister for protocol affairs at the Saudi Ministry of Foreign Affairs.

The agreement provides mutual exemption from short-stay visa requirements for holders of diplomatic, special and official passports of both countries. Alsmari signed the agreement on behalf of Saudi Foreign Minister Prince Faisal bin Farhan bin Abdullah at the ministry's headquarters in Riyadh.

In a statement on social media, the Indian Embassy in Saudi Arabia said the agreement aims to enhance the strategic partnership between the two nations. "The agreement will facilitate official travels and boost bilateral exchanges under the India-Saudi Arabia Strategic Partnership Council," the embassy stated. The visa waiver is expected to streamline movement of officials between the two countries and strengthen cooperation across various sectors under the strategic partnership framework established between India and Saudi Arabia.

**VINOD KUMAR/DUBAI/MAIL/1023**

**SHUKLA MP-I 18.12.2025**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued red colour warning over Uttar Pradesh today due to dense to very dense fog conditions. The weather agency has forecast dense to very dense fog conditions to prevail during early hours over parts of Himachal Pradesh, Uttar Pradesh, Bihar, Jharkhand and Odisha till Saturday. Similar weather conditions will continue over Punjab, Haryana, Chandigarh and Uttarakhand during the next 2 to three days. The IMD has also forecast Cold wave conditions to prevail over West Madhya Pradesh and Uttarakhand till tomorrow.

Meanwhile, Light rainfall and snowfall will be present over Jammu and Kashmir, and Ladakh till the 23rd of this month. A gradual rise in minimum temperatures by 2 to 3 degrees Celsius is expected likely over Gujarat during the next two days.

The air quality in Delhi-NCR continues to remain in the **very poor** category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 356 as of 6 AM today.

**<><>ADARSH/0618**